E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 111 (కాంప్లిమెంటరీ కాపీ) 25-2 - 2024 పేజీలు : 14

Digital Edition

# భక్తుల రద్దీతో మేడారం కిటకిట..

## భారీ ఎత్తున ట్రాఫిక్ జాం.. 12 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు



- మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.
- సమ్మక్క-సారలమ్మను దర్శించుకునేందుకు వేలాది సంఖ్యలో భక్తజనం తరలివస్తున్నారు.
- ఈ క్రమంలో వాహనాలు గంటలకొద్ది నిలిచిపోయాయి.
- భారీ ఎత్తున ట్రాఫిక్ జాం అయింది.

భక్తుల రద్దీతో మేడారం కిటకిటలాడుతోంది. మహాజాతరకు పెద్దఎత్తున భక్తులు తరలివస్తున్నారు. సమ్మక్క-సారలమ్మ గద్దెలపైకి చేరడంతో మొక్కులు సమర్పించేందుకు అత్యధిక సంఖ్యలో తండోపతండాలుగా జనం తరలివస్తున్నారు. ఈ క్రమంలో మేడారం పరిసర ప్రాంతాల్లోని రోడ్లన్నీ భక్తజనంతో కిక్కిరిసిపోయాయి.ఫలితంగా భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ నెలకొంది. వాహనాల రాకపోకలు స్తంభించి తాడ్వాయి నుంచి మేడారం వరకు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దాదాపు 12 కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు నిలిచిపోయాయి.గంటల తరబడి ఎక్కడి వాహనాలు నిలిచిపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మేడారం జాతరలో సౌకర్యాలు కల్పించడంలో జిల్లా అధికార యంత్రాంగం విఫలమైందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. పోలీసుల ఓవరాక్షన్‌తో దర్శనం కోసం వచ్చిన భక్తులు గంటల తరబడి క్యూలైన్లో నిల్చుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ట్రాఫిక్ కంట్రోల్ చేసేందుకు పోలీసులు ఎంతగా శ్రమిస్తున్నా పూర్తి స్థాయిలో నియంత్రణ సాధ్యమయ్యేలా కనిపించడం లేదు.



మిగతాది 2లో

## మిర్చి తోటల్లో కూలీలతో హల్ చల్ చేసిన ముగ్గురు మంత్రులు.. బాగోగులపై ఆరా!

నిత్యం సభలు, సమావేశాలు, సమీక్షలతోపాటు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలతో వారు నిత్యం ఎంతో బిజీగా ఉంటారు. బిజీగా ఉన్నా.. సమయం దొరికితే చాలు ప్రజలతో మమేకం అవుతారు. ఒకరు ధోవతి, మరోకరు తలపాగా, ఇంకొకరు సూటు బూటుతో కలిసిన ముగ్గురు మంత్రులు ఒకటయ్యారు. ఏకంగా ముగ్గురు మంత్రులు కలిసి మిర్చి తోటల్లో కూలీలతో హల్ చల్ చేశారు. వారెవరో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!

## రేవంత్ చేతకానితనంవల్లే కరెంటు కోతలు..

కానీ చిన్న ఉద్యోగులపై ఫత్వాలు జారీ చేస్తున్నారు మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖ మంత్రి అని, కరెంటు పోయినందుకు ఆయనను కూడా రేవంత్ సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు.



మిగతాది 2లో

## కేసీఆర్ పేరుతో నిలువెత్తు బంగారాన్ని సమర్పించిన ఎమ్మెల్సీ కవిత



మిగతాది 2లో

- హైదరాబాద్ : మేడారంలో సమ్మక్క- సారలమ్మ జాతర కొనసాగుతోన్న సంగతి తెలిసిందే.
- ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరుతో శనివారం నాడు నిలువెత్తు బంగారాన్ని ఎమ్మెల్సీ కవిత సమర్పించారు.
- ఆన్‌లైన్‌లో టీ యాప్ ఫోలియో అనే యాప్ ద్వారా కవిత బంగారాన్ని సమర్పించారు.

## సీఎం రేవంత్ ప్రకటనతో జోరు పెంచిన యువనేత..

### అప్పుడే జనంలో బిజీ బిజీ..



- ఆ నేతకు రాష్ట్రంలోనే అందరికంటే ముందే టికెట్ కన్ఫర్మ్ అయ్యింది.
- కోస్గి బహిరంగ సభా వేదికగా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనతో యువ నేతలో ఉత్సాహం పెరిగిపోయింది.
- ఇప్పటి నుంచి ఒక లెక్కా.. ఇక నుంచి ఒక లెక్కా అన్నట్లు ముందుకు సాగనున్నట్లు తెలుస్తోంది.
- నియోజకవర్గంలో ప్రచారాన్ని, పర్యటనలను పెంచబోతున్నట్లు పార్టీ కేడర్‌కు ఇండికేషన్స్ ఇచ్చేస్తున్నాడట.

మహబూబ్ నగర్ పార్లమెంట్ సీటు స్థానంపై కోటి ఆశలు పెట్టుకున్న సీడబ్ల్యూసీ ప్రత్యేక అహ్వానితుడు చల్లా వంశీచంద్ రెడ్డికి ఎట్టకేలకు తీపి కబురు అందింది. టికెట్ ఆయనకే అంటూ సీఎం రేవంత్ రెడ్డి పరోక్ష ప్రకటనతో యువనేత జోరు పెంచేందుకు సిద్ధమయ్యారు. మొదటి నుంచి టికెట్ ఆశిస్తున్న వంశీ చంద్ రెడ్డి ఇప్పటికే పార్లమెంట్ పరిధిలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలకు మరింత దగ్గరవుతున్నారు.పాలమూరు ఎంపీ టికెట్ కోసమే వంశీచంద్ రెడ్డి కల్వకుర్తి అసెంబ్లీ టికెట్ త్యాగం చేశారన్న టాక్ వినిపిస్తుంది.

## గాయత్రి స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 24 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండ పట్టణంలో గాయత్రి స్కూల్ లో శనివారం.ఘనంగా స్వపరిపాలన. దినోత్సవ.జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. వారి వారి పాత్రలో శనివారం.ఒక్కరోజు బాధ్యతగా విధులు నిర్వహించారనారు భవిష్యత్తులో కష్టపడి నిజంగా. విద్యార్థులు మంచి.పొజిషను.కు.రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదల కృషి తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం పి హెచ్ డి**

ప్రజా గొంతుక ఫిబ్రవరి 24 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

ములకలపల్లి మండలం లోని కమలాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించడం జరిగింది.ఈ వీడ్కోలు సభలో లయన్స్ క్లబ్ అఫ్ పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షులు లయన్ కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం పి హెచ్ డి చే వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ జి వీరభద్రం పదోవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.లక్ష్యాన్ని నిర్దేశించికొని సరైన ప్లానింగ్ తో ఉన్నత చదువులను దాటి ఉన్నత పదవులతో విజయవంతమైన జీవితాన్ని పొందాలని ప్రతి విద్యార్థి కూడా నిర్దిష్టమైన లక్ష్య సాధన కోసం కృషి పట్టుదలతో చదువుకొని ఉన్నతమైన పదవులు పొందాలని పదోవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ యొక్క వీడ్కోలు సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములకలపల్లి మండల ఎంపీపీ మట్ల నాగమణి పాల్గొని పదో తరగతి విద్యార్థులకు ఆశీస్సులను అందజేశారు.అనంతరం ఈ కార్యక్రమం లో మనోవికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం,విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని మనోవికాశాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలో శిక్షణ ఇచ్చి వారి సందేశాన్ని తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ రేపాక ప్రసాద్ రావు,క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులు లయన్ వాసం కాంతారావు,ఉపాధ్యాయులు బి.రాములు గరికే శ్రీనివాస్,డి రమేష్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు బి నాగేశ్వరావు బి బాలాజీ ఏ నరసింహ డిప్యూటీ వార్డెన్ సడియం వీరభద్రం బి సూర్యనారాయణ కుంజా రాములు,రాజేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆదిదంపతుల కళ్యాణం.



**కొత్తకోట (ప్రజా గొంతుక) :**

వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో శనివారం నాడు మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదిదంపతులైన శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.స్వామివారికి, అమ్మవారికి ఆలయకమిటి పట్టువస్త్రాలు సమర్పించారు. అర్చకులు వేదమంత్రాలతో వివాహ%శీ% చేశారు. భక్తులు కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. కళ్యాణం తర్వాత భక్తులందరు స్వామి,అమ్మ వార్లకు తలంబ్రాలు పోసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తన్మయత్వం చెందారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భగవత్ భక్తులు, హిందూ బంధువులు ,ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం




**ప్రజా గొంతుక గద్వాల టౌన్:**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ లక్ష్మీ, పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణమాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈ ఒ సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు భీమ్సేన్ చారి, మధుసూదనాచారి, రవి నాగరాజు శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం వేదమంత్రాల మధ్య నిర్వహించారు. కళ్యాణాన్ని గార్లదిన్నె గ్రామానికి చెందిన మంజుల తిరుమల్ రెడ్డి, హైదరాబాద్కు చెందిన కసా లక్ష్మి వేణుగోపాల్, చిన్నచింతరావుల కు చెందిన వర్ల శ్రీనివాసులు, గద్వాలకు చెందిన మేఘన ధర్మతేజ, దన్వాడకు చెందిన మామిళ్ళ మహేష్ కుమార్ స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణం చేయించిన వారిని ఆలయ చైర్మన్ ఘనంగా సన్మానం చేశారు. అనంతరం భక్తులకు గార్లదిన్నె గ్రామానికి చెందిన హనుమంత్ రెడ్డి భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

# కన్నుల పండువ గా శ్రీ కళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం

**ప్రజా గొంతుక గద్వాల టౌన్:**





జోగులాంబ గద్వాల జిల్లా. గద్వాల పట్టణ సమీపంలోని నది అగ్రహారం వద్ద గల శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో శ్రీ కళ్యాణ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని శనివారం కన్నుల పండువ గా వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు ఈ కళ్యాణాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో నిర్వహించారు. అందంగా వేదికను అలంకరించి శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వాముల ఉత్సవ విగ్రహాలను దేవాలయం నుండి మేళ తాళాలు, వేద పండితుల మంత్రోచ్చారణలతో కళ్యాణ వేదిక పైకి తీసుకువచ్చారు. అభిషేక పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాంప్రదాయబద్ధంగా అలంకరించి కళ్యాణాన్ని ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణల తో ,భాజా భజంత్రీలు, భక్తుల గోవింద నామ స్మరణ ల మధ్య కన్నుల పండువగా ఈ కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించారు. పూజారులు ప్రసన్న చారి ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గద్వాల పట్టణ ప్రజల తోపాటు పరిసర గ్రామాలైన జమ్మిచెడ్, చనుగొనుపల్లి, ముల్కలపల్లి, గోనుపాడు, కొత్తపల్లి, గుంటిపల్లి తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం కళ్యాణం లో పాల్గొన్న దంపతుల తో పాటు కళ్యాణానికి హాజరైన భక్తులు స్వామి అమ్మవార్లకు ఒడిబియ్యాన్ని అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహకులు మరిడి శ్రీకాంత్, పూజారి కేశవ్, సతీష్ కుమార్, పత్తి శ్రీహరి, అశోక్, రఘునందన్ రెడ్డి, విజయశంకర్ లు కళ్యాణం, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లతో చూశారు.

# విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టేది చదువే చిలువేరు సమ్మయ్య గౌడ్





**ప్రజా గొంతుక/ కేసముద్రం /ఫిబ్రవరి/ 24**

చదువుకు పేద,ధనిక అనే భేదాలు లేవని మంచి మేధా సంపత్తితో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. కేసముద్రం మండలంలోని తిమ్మంపేట గ్రామం శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశ కార్యక్రమం లో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ యొక్క లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా ప్రయాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దానికి పేద,ధనిక మధ్య తరగతి అనేవి అడ్డు కాదని బురద గుంటలో పెరిగే తామర పువ్వు కూడా చివరికి దేవుని పాదాల వద్దకు చేరినట్లు ఉన్నతమైన చదువుతో కూడిన ప్రతి విద్యార్థి గొప్ప స్థాయిలో ఉన్నతమైన స్థితిలో ఉంటాడని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటుందని,పేదరికంలో ఉన్నటువంటి ఏ విద్యార్థి అయినా మా ఫౌండేషన్ ను సంప్రదించినట్లయితే వారి యొక్క బంగారు భవిష్యత్తుకు ఆర్థిక సహాయం చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ఫౌండేషన్ సలహాదారులు సామల నర్సయ్య మాట్లాడుతూ

విద్యార్థులు క్రమశిక్షణ తో ఉన్నపుడే వారి జీవితంలో అన్ని రంగాలలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచిస్తూ,సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమ్మిగౌడ్ చేస్తున్న సేవలను అభినందించారు.అనంతరం విద్యార్థులకు పరీక్ష

**ప్యాడ్,రాత పరీక్షకు సంబంధించిన సామగ్రి కిట్టును ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ**

బృందం ఆధ్వర్యంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు అందజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల,కళాశాల స్పెషల్ ఆఫీసర్ నీలిమ మాట్లాడుతూ విద్యార్థుల ప్రోత్సహించేందుకు విచ్చేసినటువంటి సమ్మిగౌడ్ ను అభినందిస్తూ ,ఇలాంటివారు సమాజంలో ఉండటం వల్లనే పేద విద్యార్థులకు ఒక భరోసా కలుగుతుందని, విద్య పట్ల ఉన్నతమైన ఆలోచనలతో మంచి స్థాయికి ఎదుగుతారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో చాగంటి రాములు,వీరేందర్,కేజీ బీవీ సి ఆర్ టి లు ఎన్. సుష్మ, ఎస్.కె రహిమా, పీజీ సీ ఆర్ టి లు సృజన,అనిత,అపర్ణ, అకౌంటెంట్ స్నేహలత, ఏఎన్ఎం వసంత, హెల్త్ డిపార్ట్మెంట్ బి.శ్రీనివాస్, తిమ్మంపేట జిపి కారోబార్ మందుల పెంటయ్య, ఆశా కార్యకర్తలు లకావత్ కవిత, జాటోత్ జ్యోతి, సీనమ్మ,పొన్నం కవిత కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహాన్ని సందర్శించి,నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ హాలియా నల్లగొండ జిల్లా:
నాగార్జునసాగర్ నియోజకవర్గంహాలియా పట్టణం
2వ వార్డ్ నందుఅక్షయ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వహీద్
అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈరోజు వారి నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులర్పించిన....నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి వహీద్ మృతి పట్ల శాసన మండలి సభ్యులు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్సీ గారితో పాటుఅనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం,మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ మున్నా,బి.ఆర్.యస్ ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ గౌస్,జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, జలీల్,షరీఫ్, సార్,మండల సీనియర్ నాయకులు కుంటిగోర్ల పాపయ్య యాదవ్, కొట్టాల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 24 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి**



చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డిని అలాగే. ఆర్డీవో. . శేఖర్ రెడ్డిని.శనివారం.మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి. ఈ కార్యక్రమంలో జక్కా జంగారెడ్డి జక్క మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మదర్ థెరిస్సా సేవాసదనానికి భోజనపు బల్లలు వితరణ








**ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు**

మధిర రైల్వే గేట్ ప్రక్కన ఉన్న జీసస్ గ్రేస్ సోడా మరియు ఫ్రూట్ జ్యూస్ కార్నర్ యజమానులు వడ్డేబోయిన ఉపేంద్ర మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో క్రిస్టమస్ రోజు పిల్లలకు అన్న వితరణ చేసినారు, ఆరోజు పిల్లలు కింద కూర్చొని భోజనం చేయటం చూసి,వారు ఇబ్బంది పడటం చూసి పిల్లల కోసం నేను ఆరు భోజనపు బల్లలు ఇస్తాను అని వారు ఆరోజు మాట ఇచ్చినారు. ఉపేంద్ర మాట ఇచ్చిన ప్రకారం 6 భోజన బలలను మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అందజేసినారు. ఈ భోజన బల్లలను అందచేయుటకు ఉపేంద్ర తో పాటు వారి బావమర్ది కూడా పాల్గొన్నారు.వడ్డేబోయిన ఉపేంద్ర కు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల కోసం భోజన బలలను వితరణగా ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు.

మదర్ థెరిస్సా సేవా సదనముమానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423.

# పూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జోగులాంబ గద్వాల జిల్లా. మండల పరిధిలోని పూడూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలోని వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ ఆయా తరగతుల విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశాలు బోధించారు. రోజువారీగా తమ పాఠశాల ఉపాధ్యాయుల మాదిరిగానే వ్యవహరిస్తూ తమకు కేటాయించిన టైం టేబుల్ ప్రకారంగా ఆయా తరగతులకు వెళ్లి ఆయా పాఠ్యాంశాలు విద్యార్థులకు బోధించారు. స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు వారి వారి రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగా తయారై పాఠశాలకు వచ్చారు. ఉదయం పాఠశాల ప్రార్థన అనంతరం ఉపాధ్యాయుల గదిలోకి వెళ్లి టైం టేబుల్ లో వారి వారికి కేటాయించిన తమ తమ తరగతిలలోకి వెళ్లి విద్యార్థుల హాజరును నమోదు చేశారు. అనంతరం ఆయా సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యాంశాలను బోధించారు. ఆయా తరగతులలో ఉపాధ్యాయులుగా మారిన ఈ విద్యార్థులు ఆయా సబ్జెక్టులను ఆయా తరగతులలో చక్కగా బోధన రోజువారీగా బోధన చేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగానే వీరు ఆయా పాఠ్య అంశాలను బోధించి విద్యార్థులను ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం పాఠశాల సమయం ముగిసే సమయం వరకు వీరు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. డీఈఓ గా

ఎ.పవన్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె . పవన్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులుగా మరో 25 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన వీరు రోజువారీగా తమ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఏ విధంగా విధులు నిర్వహించడం జరుగుతుందో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా



ఉపాధ్యాయులుగా ఈ విద్యార్థులు తమ తమ విధులను చక్కగా నిర్వహించడం,ఆయా సబ్జెక్టులకు సంబంధించి పాఠ్యాంశాలను తమదైన శైలిలో బోధించి విద్యార్థులను ఆకట్టుకున్న వీరిని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె .పరమేశ్వర్ రెడ్డిఆధ్వర్యంలో రెగ్యులర్ ఉపాధ్యాయ బృందం గుర్తించి వారిని అభినందించడంతోపాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రెగ్యులర్ ఉపాధ్యాయులుఎం. వెంకటేశ్వర్లు, సి. వెంకటేశ్వర్లు, జయప్రకాష్, రాజశేఖరయ్యా, శ్రీలక్ష్మి, అనిత రాణి, జయన్న, భూషన్న, నాగరాజు, వాణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరచిన వారైనా కేకే శాంతి బహుమతి, కల్పన రెండవ బహుమతి, స్వాతి మూడో బహుమతిని అందుకున్నారు.

# ఆధార్ సెంటర్ లేక ప్రజల అవస్థలు పట్టించుకోని అధికారులు

గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది ప్రతాపరెడ్డి


**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 24**

ఆధార్ సెంటర్ అందుబాటులో లేక సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రతి ఒక్క అంశానికి ఆధార్ అనుసంధానం ఉండడంతో కొంతమంది సామాన్య ప్రజలు ప్రభుత్వ పథకాలకు అర్హులుగా లేకుండా మిగిలి పోవాల్సి వస్తుందని ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యమేనని ఈ విషయంపై వెంటనే జిల్లా పాలనధికారి దృష్టి సారించాలని గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి అన్నారు గుమ్మడిదల మండలంలో 13 గ్రామ పంచాయతీలకు గాను ఒక్క ఆధార్ సెంటర్ ని అప్పట్లో కేటాయించడం జరిగింది ఆధార్ ప్రతి ప్రభుత్వ పథకానికి అనుసంధానం అవ్వడంతో అవకతవకలు ఉన్న ఆధార్ కార్డులో మార్పులు చేసుకోవడానికి కొత్తవారికి ఆధార్ కార్డు పొందడానికి అవకాశం ఉండే విధంగా ఆధార్ సెంటర్ ను మండల కేంద్రానికి జారీ చేయడం జరిగింది కానీ సెంటర్ నిర్వాహకుడి వల్ల దాని ఏర్పాటు చేయకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది ఈ విషయంపై పలిమర్ ల సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు మొరపెట్టుకున్న ఇక్కడి స్థానిక అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల కోసం పనిచేయవలసిన అధికారులు ప్రజా ప్రతినిధులు ఆధార్ సెంటర్ పై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఆధార్ సెంటర్ విషయమై జిల్లా పాలన అధికారికి నివేదిక అందించాం తహసిల్దార్ గంగాభవాని గుమ్మడిదల మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయము వాస్తవమే మండల కేంద్రానికి మంజూరైనటువంటి ఆధార్ సెంటర్ నిర్వహణ జరగకపోవడం పట్ల తాము జిల్లా పాలనాధికారికి నివేదిక అందించాం పై నుండి వచ్చేటటువంటి దిశా నిర్దేశాల



అనుసారం తాము అనుసరించవలసి వస్తుందని ఈ విషయంపై జిల్లా పాలనధికారిని మరల సంప్రదించి ఆధార్ సెంటర్ నిర్వహణ అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలపడం జరిగింది

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన



పటాన్ చెరు కాంగ్రెస్ ఇంఛార్జి: కాట శ్రీనివాస్ గౌడ్

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 24:**

పటాన్ చెరు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మతిన్ బెగ్ మరియు పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కె అతిక్ ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పార్టీ లో చేరారు

## మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

ఆదిశేలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు సందర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ చైర్మన్ ప్రహల్లాద రావు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని చరిత్ర వివరించారు. అలాగే దేవాలయం నుండి భక్తి మార్గంలో నిర్మించే సిసి రోడ్డు డ్రైనేజీ వరకు 28 మీటర్లు వేస్తే శాశ్వతంగా ఉంటుందని ప్రహ్లాద రావు అదనపు కలెక్టర్ కు తెలుపగా అధికారులతో మాట్లాడి 28 మీటర్ల సిసి రోడ్డు డ్రైనేజీ వరకు వేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

## జమ్మిచేడు జములమ్మ వారికి ప్రత్యేక పూజలు



-జడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరితా తిరుపతయ్య.

ప్రజా గొంతుక గద్వాల టౌన్:

జోగులాంబ గద్వాల జిల్లా. గద్వాల నియోజకవర్గ పరిధిలోని జమ్మి చేడు జములమ్మ వారికి శనివారం తెల్లవారుజామున జిల్లా పరిషత్తు చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరితా తిరుపతయ్య లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. అనంతరం జమ్ములమ్మ దేవాలయంలో ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు చేయించారు. శ్రీ జమ్ములమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ, మాఘపౌర్ణమి రోజు శనివారం తెల్లవారుజామున వీరు అమ్మవారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జడ్పీ చైర్మన్ దంపతులు నిర్వహించడం జరిగింది. జములమ్మ అమ్మవారితోపాటు శ్రీ పరుష రాముల దేవాలయాన్ని దర్శించి జడ్పీ చైర్మన్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ పూజారులు, దేవాలయ నిర్వాహకులు దర్శనాల అనంతరం శేష వస్త్రాలు,తీర్థ ప్రసాదాలు , ఆశీర్వాదం ఇచ్చారు. జడ్పీ చైర్మన్ దంపతుల వెంట నాయకులు పులిపాటి వెంకటేష్, శంకర్, జమ్మిచెడ్ సురేష్, పెద్దొడ్డి నల్లారెడ్డి, పెద్దొడ్డి కృష్ణం రాజు, భాస్కర్ యాదవ్, ఎల్లప్ప, డి టి డి సి నర్సింలు, తిరుమల్, నాగేంద్ర యాదవ్, తుమ్మల నరసింహులు తోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నియోజకవర్గస్థాయి, మండల స్థాయి, గద్వాల పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయుగా

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం. శనివారం రోజున గ్రామ ప్రాథమిక పాఠశాల నందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే పాఠశాలను పరిపాలించడం జరిగింది.ఇందులో బాగంగా డిఈవో టి కీర్తికుందన,విద్యా శాఖమంత్రి శ్రీహర్ష,పాఠశాల ఎచ్ఎం ఎన్ సాత్విక్ కుమార్, ఎంఈవో బి మహాలక్ష్మి, ఎండివో అనన్య శ్రీ,ఎంఆర్వో సాయిదీక్షిత్,పాఠశాల చైర్మన్ ఎం మనోజ్ కుమార్,మరియు వివిద సబ్జెక్టులు వాళ్ళ వాళ్ళ పాత్రలను పోషించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్అంజయ్య,ఉపాధ్యాయులు ఎ క్రాంతి, కే విజయలక్ష్మి విద్యా వాలంటీర్లు ఎస్ కే గౌస్య తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల లో సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేసిన మండల కాంగ్రెస్ నాయకులు





ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం ఇల్లూరు . మహాదేవపురం. బయ్యారం గ్రామాలలో స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఆయా గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఎంపీపీ మొండెం లలిత చేతుల మీదుగా పనులు మొదలు పెట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల సేవాదళ్ అధ్యక్షులు ఆదూరి శ్రీనివాస్, సూర్యదేవర కోటేశ్వరావు, కోట డేవిడ్, ఇల్లురు గ్రామ శాఖ అధ్యక్షులు ఫతేపురపు సంగయ్య, అద్దంకి పూర్ణయ్య, కోటా చంటి, కోట రామారావు, వరదబోయిన మురళి, గారా కళ్యాణ్, బలరాం, నల్లపు ప్రసాద్, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, బయ్యారం మాజీ సర్పంచ్ ప్రకాశమ్మ, ఎంపీటీసీ జయరాజు, బయ్యారం గ్రామ శాఖ అధ్యక్షులు కళ్యాణ్ పృద్వి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర పట్టణ వాస్తవ్యులు.కీర్తిశేషులు యార్లగడ్డ కమలమ్మ 4 వర్ధంతి సందర్భంగా వారి కుమారులు శ్రీయార్లగడ్డ నరసింహారావు లక్ష్మి తులసి, శ్రీయార్లగడ్డ రమేష్ మల్లేశ్వరి మరియు వారి కుటుంబ సభ్యులు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ 21 వ వార్డు కౌన్సిలర్ శ్రీ యర్రగుంట లక్ష్మి రమేష్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షులు మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ శ్రీ కపిలవాయి భరణి జగన్మోహన్ రావు పాల్గొని అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు అన్నదానం నిర్వహించిన యార్లగడ్డ నరసింహారావు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీ వెన్న ఈశ్వరప్ప నియామకం

ప్రజా గొంతుక న్యూస్గండిడ్ ఫిబ్రవరి 24




మహబూబ్ నగర్ జిల్లా గండిడ్ మండలం

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి కిషన్ రెడ్డి. జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ శ్రీ కే లక్ష్మణ్. తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు శ్రీ జి ఆనంద్ గౌడ్ గారు గండేడ్ మండలం వెన్న చెడు గ్రామ వాస్తవ్యులు శ్రీ వెన్న ఈశ్వరప్ప గారిని వారి సేవలను గుర్తిస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినారు.

ఈ సందర్భంగా శ్రీ వెన్న ఈశ్వరప్ప గారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ధన్యవాదములు తెలియజేసినారు.తెలంగాణ రాష్ట్రంలోని ఓ బి సి కులాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా కృషి చేస్తామని పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల శ్రమిస్తామని తెలిపినారు.

## నల్తురు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర



దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మధుసూదన్ రెడ్డి

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 24**

సంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ ప్రభాకర్ మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ గ స్థానిక మాజీ సర్పంచ్ జనార్ధన్ , మాజీ సర్పంచులు శెట్టి శివ ఆంజనేయులు నరేందర్ నల్తూరు గ్రామ ప్రజలు యువకులు భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారుజిన్నారం మండల సోషల్ మీడియా అధ్యక్షులు నాయి కోటి భీమ్రావు

## 45 లక్షల రూపాయల సిసి రోడ్లకు భూమి పూజా



బిజడ్పీ చైర్ పర్సన్ సరితమ్మప్రజా గొంతుక గద్వాల టౌన్.......

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద 45 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో పలు వీధులలో సిసి రోడ్లు పనులకు జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ చేతులమీదుగా కొబ్బరికాయ కొట్టి పూజ చేసి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ

గ్రామంలో సరైన రోడ్లు లేకపోవడంతో పురవీధులలో మురుగునీటి సమస్యతో బాధపడుతున్న విషయం తన దృష్టికి తీసుకు రావడంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తు జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ సిసి రోడ్లు పనులకు శ్రీకారం చుట్టి నట్లు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ బాబు, అల్వాల రాజశేఖరరెడ్డి, శేక్షావలి,పెదొడ్డి రామకృష్ణ,సద్దనోముపల్లి గోపాల్, ఎల్కూర్ తిమ్మప్ప,నరసింహులు,జంగం శేఖరయ్య,ఆర్.నాగరాజు, విజయ్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ శంకర్ పై దాడినీ ఖండిస్తూ మండల కేంద్రంలో నిరసన ధర్నా




ప్రజా గొంతుక ఫిబ్రవరి 24 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గద్దం వెంకటేష్

దమ్మపేట మండల కేంద్రంలో శనివారం నాడు దమ్మపేట మండల ప్రజా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణం దినపత్రిక జర్నలిస్టు శంకర్ మీద దాడి చేసినందుకు ఆ దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కే దస్తగీర్ మాట్లాడుతూ.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు వార్తలను రాసే జర్నలిస్టులు సామాజిక సేవకులని,మా సేవను గుర్తించకపోయిన పర్వాలేదు గాని ఇలాంటి దుండగులు మా మీద దాడులు చేసినప్పుడు ప్రజాపౌరులందరూ ఖండించాలని ఆయన అన్నారు. జర్నలిస్ట్ శంకర్ పై దాడి చేసిన వాళ్లని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని మరలా ఇటువంటి దుచ్చర్యలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ శంకర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ మండల రెవెన్యూ ఆఫీస్ వరకు నిరసన తెలియజేస్తూ వెళ్లి మండల రెవెన్యూ అధికారికి మరియు పోలీస్ స్టేషన్ లల్లో మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ లో వున్న జర్నలిస్టులు అందరూ పాల్గొన్నారు

## డాటా సైన్స్, డిజిటల్ మార్కెటింగ్ కోర్సులు ప్రారంభం

ప్రజా గొంతుక దిల్సుఖ్నగర్:

కంప్యూటర్ రంగంలో ఆధునిక టెక్నాలజీ అయిన డాటా సైన్స్ మరియు ఎక్కువ ఉపాధి అవకాశాలు కలిగిన డిజిటల్ మార్కెటింగ్ కోర్సుల శిక్షణను ఆన్ లైన్ మాధ్యమం ద్వారా సోమవారం ప్రారంభిస్తున్నామని హైదరాబాద్ లోని మారుతి టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. పైథాన్,ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్,మెషిన్ లెర్నింగ్ మొదలగునవి డాటా సైన్స్ కోర్స్ లో భాగమని అలాగే డిజిటల్ మార్కెటింగ్ కోర్సు లో సోషల్ మీడియా మార్కెటింగ్,బ్లాగ్ క్రియేషన్, కంటెంట్ రైటింగ్ మొదలగునవి ఉంటాయని,ఈ కోర్సులలో ఎంతో రియల్ టైం అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీలచే జాబ్ వచ్చే విధంగా బోధనతో పాటు ప్రాజెక్ట్ వివరణ , ఇంటర్వ్యూ ఓరియెంటేషన్,రెస్యూమ్ ప్రిపరేషన్ ఉంటాయని తెలిపారు. పూర్తి వివరాలకు 9966061444 నంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

## నేడే జనగామలో కవన తీగ పుస్తక ఆవిష్కరణ



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ (ఫిబ్రవరి 24):

ఈనెల 25నయువ కవి,సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్ రచించిన కవన తీగ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా కన్వీనర్ జి.కృష్ణ కోరారు. శనివారం శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఐక్యవేదిక కళా,సాహితి సంస్థల సమావేశంలో ఆయన మాట్లాడారు. కవులు కళాకారుల ఐక్య వేదిక,స్వేచ్ఛ పబ్లికేషన్స్ జేఎస్కే ట్యూన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విజయ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయికిరణ్ 26వ జన్మదినం పురస్కరించుకొని కవన తీగ పుస్తక ఆవిష్కరణతో పాటు గుమ్మడిల్ల ఎక్సలెన్సీ అవార్డ్స్ ప్రధానం,విద్యా,సాహిత్య సంగీత కళా రంగాలలోని గురువులకు ఆత్మీయ సత్కారం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రముఖ విరసం కవి శాఖమూరి రవి,ప్రముఖ సినీదర్శకులు తాళూరి రాజ్,యుట్యూబ్ ఫేం సింగర్ యాక్టర్స్ వస్తున్నారని తెలిపారు. కళా,సాహితి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో కవి చిలుమోజు సాయికిరణ్,పెట్లోజు సోమేశ్వరాచారి,అయిలా సోమనర్సింహచారి,పొట్టబత్తిని భాస్కర్,డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాధ్ గౌడ్,గడ్డం మనోజ్ కుమార్ గౌడ్,టి.రామచంద్రం, అంకాల సోమయ్య,జోగు సుదర్శన్,కూచిపూడి కిరణ్ కుమార్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

### మేడారం మహా జాతర సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను

# దర్శించుకున్న ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి





-అమ్మ వార్లలకు నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించిన ముఖ్యమంత్రి.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు (మేడారం): మేడారం మహా జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సంధర్భంగా ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమ్మ వార్లకు నిలువెత్తు బంగారం ( బెల్లం), పసుపు కుంకుమ, గాజులు, సమర్పించి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

ముఖ్య మంత్రి తో పాటు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), టూరిజం , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ మురళి నాయక్,పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి , జాతర ప్రత్యేక అధికారులు శరత్ , కర్ణన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో అంకిత్, ఎస్పీ శబరిష్, తదితరులు ఉన్నారు.

# బీజేపీ నూతన మండల అధ్యక్షుల,మోర్చాల అధ్యక్షుల నియామకం

- జనగామ రూరల్ మండల అధ్యక్షునిగా లద్దునూరి మహేష్ యాదవ్ నియామకం
- యువమోర్చా జనగామ జిల్లా అధ్యక్షునిగా జంగ రాజా వెంకట నరసింహ రెడ్డి నియామకం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లాలో సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లాలోని పలుమండలాల అధ్యక్షులను,మోర్చా ల అధ్యక్షులను బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి శుక్రవారం ప్రకటించడం జరిగినది.ప్రస్తుతము ఉన్న మండల అధ్యక్షులను జిల్లా కమిటీలో బాధ్యులుగా వారి సేవలనువినియోగించుకోవడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. జనగామ బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షుల నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు డా.ఆరుట్ల దశమంత రెడ్డి అందజేశారు. జనగామ రూరల్ మండలం అధ్యక్షుడు గా లద్దునూరి మహేష్ యాదవ్,బచ్చన్నపేట -చిటుకుల నరెందర్ రెడ్డి,తరిగొప్పుల-ఆవుల శ్రీనివాస్,లింగాల ఘనపూర్-ప్రజ్ఞాపురం ఆంజనేయులు,రఘునాథపల్లి-పుప్పాల వేణుగోపాల్,స్టేషన్ ఘన్పూర్-ఎస్ రమణ,జాఫర్ఘడ్-కరిగొప్పుల నాగేష్ గౌడ్,చిల్పూర్-గంటల ఉపేందర్,పాలకుర్తి-దుంపల సంపత్,కొడకండ్ల-పులిగిల్ల ఉపేందర్, దేవరుప్పుల కాసాని సత్తయ్య లను నియమించారు. అలాగే భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులుగా జంగ రాజ వేంకట నర్సింహ రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గా బాల్నె శ్రీనివాస్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలుగా మాలతి రెడ్డి,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులుగా బానోత్ రాంకోటి నాయక్,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గా వలిపాషా లను నియమించారు. ఈ సందర్భంగా జనగామ రూరల్ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచలోనే అతిపెద్ద పార్టీ,అత్యధిక కార్యకర్తలు ఉన్నటువంటి పార్టీ లో సామాన్య కార్యకర్తను అయినటువంటి నాకు మండల అధ్యక్షునిగా బాధ్యత,అవకాశం,రావడం కేవలం బిజెపి లోనే సాధ్యం అవుతుందని మరొక్కసారి నిరూపితమైందన్నారు. నా పైన నమ్మకం తో జనగామ రూరల్ మండల అధ్యక్షులు గా అవకాశం ఇచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు, డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి కి, రాష్ట్ర నాయకులు కె.వి.ఎల్.ఎన్.రెడ్డి కి,సరికొండ విద్య సాగర్ రెడ్డికి,ఉడుగుల రమేష్ కి,జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్ గౌడ్ కి,పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ కి,జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడ రమేష్ కి,శివరాజు యాదవ్ కి,నా తోటి నాయకులకి,కార్యకర్తలకి,పేరు పేరున ధన్యవాదములు తెలుతున్నానన్నారు. అలాగే బీజేపీ యువమోర్చా జనగామ జిల్లా అధ్యక్షునిగా జంగ రాజా వెంకట నరసింహ రెడ్డికి నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ నాపై





విశ్వాసంతో యువ మోర్చా జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు దశమంత రెడ్డి కి,అదేవిధంగా జిల్లా నాయకులు,రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు ఇచ్చినటువంటి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి భాజపాను బలోపేతం చేసే విధంగా పనిచేస్తానని వారు తెలిపారు. గతంలో విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకునిగా,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేయడం జరిగింది.

## సన్మాన సభ



ప్రజా గొంతుక న్యూస్ /ఫిబ్రవరి 24 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(కొత్తగూడెం ) పౌరసంబంధాల శాఖ అధికారిగా జిల్లాలో సుదీర్ఘ కాలం సేవలందించి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్తున్న డీపీఆర్ఓ శీలం శ్రీనివాస్ రావును కొత్తగూడెం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు డిఆర్ డిఏ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. భద్రాద్రి జిల్లా ఏర్పడిన సంవత్సరం తర్వాత డీపీఆర్ఓ గా భాద్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు భద్రాద్రి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా అందరితో కలివిడిగా ఉంటూ ఓ అధికారిగా కాక పాత్రికేయ కుటుంబ సభ్యుడిగా ఉంటూ అందరితో శ్రీనన్న అని పిలిపించుకుంటూ వివాదరహితుడిగా బాధ్యతలు నిర్వహించారని సన్మాన సభలో వక్తలు తెలిపారు. జిల్లాలో అనేక మంది కలెక్టర్లు మారినప్పటికీ సమన్వయంతో పని చేస్తూ పౌరసంబంధాల శాఖలో ఉన్నత సేవలందించారని, విధినిర్వహణలో జిల్లాలోని వివిధ కార్యక్రమాలపై సత్వర సమాచారం అందిస్తూ అధికారులు, ప్రజలు, జర్నలిస్టుల మన్ననలు పొందారని ఆయన జిల్లాను వీడటం బాధాకరమైనప్పటికీ విధి నిర్వహణలో బదిలీలు ఒక భాగమని ఆయన ఎక్కడ ఉన్న భద్రాద్రి జిల్లా జర్నలిస్ట్ ల గుండెల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన ఎక్కడ పని చేసిన మరిన్ని ఉన్నత సేవలు అందించాలన్నారు.

## విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేద్దాం



-బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి.

ప్రజా గొంతుక గద్వాల టౌన్..............

జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విజయ సంకల్పయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈనెల25 తేదీన ఆదివారం ఉదయం 8 గంటలకు మన జిల్లాలో విజయ సంకల్ప బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ యాత్ర ఎర్రవల్లి చౌరస్తా నుండి రోడ్ షో ఉండవెల్లి , అల్లంపూర్ మీదుగా ఉంటుంది అన్నారు. అనంతరం జోగులాంబ అమ్మవారు దర్శనం అనంతరం వీధి సమావేశం, శాంతినగర్ లో బహిరంగ సభ , అయిజ పాత బస్టాండు లో రోడ్ షో, మల్దకల్ రోడ్ షో ,గద్వాల్ లో సాయంత్రం 6:00 గంటలకు పాత బస్టాండ్ దగ్గర బహిరంగ సభ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె. అరుణమ్మ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి , అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరు కానున్నారని అన్నారు. కావున బిజెపి జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు ,కార్యకర్తలు, మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి లు డికె. స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే, కన్వీనర్ రామాంజనేయులు, బిజెపి సీనియర్ నాయకుడు శివా రెడ్డి, ప్రభారీ రతంగ్ పాండు రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, బిజెపి మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు,హానిమి రెడ్డి, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెందొడ్డి వెంకటేశ్వర రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు అనిల్ శ్యాం, పాండు, మోహన్ అసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్.-

ప్రజా గొంతుక గద్వాల టౌన్

వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రతి ఇంటికి త్రాగునీరు అందే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు.

శనివారం ఐ. డి. ఓ. సి కాన్ఫరెన్స్ హాల్ నందు మిషన్ భగీరథ ఈఈ లు, డి.ఈ.లు, ఏఈ లు, మున్సిపల్ కమిషనర్లు , మండల స్థాయి, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు , ఎం.పి. ఓ.ల తో వేసవిలో త్రాగు నీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగు నీటి సౌలభ్యత, నీటి సరఫరాపై మిషన్ భగీరథ ఏ. ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు , ఎం.పి.డి.ఓ.లు, ఎం.పి.ఓ.లు,పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల్లో, హ్యాబిటేషన్ లలో త్రాగు నీటి సరఫరా పై వివరాలు అడిగి తెలుసుకున్నారు . వర్ష భావ పరిస్థితుల కారణంగా త్రాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. మున్సిపాలిటిల వారీగా ప్రజల అవసరాల మేరకు నీటిని సరఫరా చేయాలన్నారు. అందుకు అవసరమైన బోర్ వెల్ ఫ్లషింగ్, మోటార్ ల మరమ్మత్తులు, పైప్ లైన్ లీకేజీలు వుంటే వేసవిలో ఇబ్బంది రాకుండా రిపేర్ చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా గ్రామాలలో త్రాగు నీరు సమస్యల వివరాలను అడిగి



తెలుసుకున్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగనీయవద్దు అన్నారు. త్రాగునీటి సరఫరాపై పూర్తి వివరాలు సేకరించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. మండల, గ్రామ ప్రత్యేక అధికారులు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎం.పి.డి. ఓ.లు,మున్సిపల్ కమిషనర్లతో సమన్వయము చేసుకుంటూ వేసవిలో త్రాగు నీటి సరఫరా సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ భీమేశ్వర్ రావు, డీఈ లు, ఏఈ లు, ఎం.పి.డి. ఓ.లు, మున్సిపల్ కమిషనర్లు , మండల, గ్రామ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యదర్శి కి ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి తాళ్లూరి గోపి కి అగ్నిమాపక దళంలో పోలీసుగా పదోన్నతి వచ్చి వెళుతున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన సన్మాన సభను ఏర్పాటు చేశారు. నాయకులు మాట్లాడుతూ తాళ్లూరు గోపి పార్టీలకతీతంగా అందరికీ సమన్యాయం చేశాడని, వివాద రహితుడని ప్రజలు గ్రామపంచాయతీకి ఏ సమస్యపై వచ్చిన వెంటనే స్పందించి వారికి పని చేసి పెట్టేవాడని అందరి మన్నలను పొందిన వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నోముల వెంకట నరసమ్మ, పాపినేని రామనర్సయ్య, మాజీ ఎంపీపీ తుల్లూరి రమేష్, రైతు సంఘం నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు పాపినేని రమేష్, పాపినేని అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి లక్ష్మీ నరసయ్య, టిఆర్ఎస్ నాయకులు కంచర్ల అచ్చయ్య, టిడిపి నాయకులు తుళ్లూరు కొండలరావు మరియు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్లు, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు కొరివి రవి గ్రామ ప్రజలు పాల్గొని తాళ్లూరు గోపిని అభినందించారు.

# రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి. సీపీఎం

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్/ నాగార్జునసాగర్ నియోజకవర్గం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి రైతుల ను ఆదుకొని ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు శనివారం నిడమనూరు లో ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ పేరిట కాలయాపన సరైంది కాదని,ఎన్నికల సందర్భంగా రైతులకు రుణాలు ఎవరు చెల్లించవద్దని ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని వారు తెలిపారు. నేడు ఇంతవరకు రుణమాఫీ పై ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో బ్యాంక్ అధికారులు గ్రామాలలో రైతులను రుణాలు చెల్లించాలని ఒత్తిడి చేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. ఒక పక్క వర్షాలు లేక, పంటలు పండక, వేలాది రూపాయలు పెట్టి సాగు చేస్తున్న పంటలు కూడా నీరు లేక ఎండిపోతున్న తరుణంలో బ్యాంక్ అధికారులు వచ్చి రుణాలు చెల్లించాలని నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు.గ్రామాలలో రైతులు అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని, సహకార సంఘాలలో రైతులు తీసుకున్న అప్పులు చెల్లించాలని,వడ్డీలు వసూలు చేసి సిబ్బంది జీతాలు తీసుకోవాలని జిల్లా బ్యాంక్ ఉన్నతఅధికారులు ఒత్తిడి చేయడంతో మండలాల్లో కిందిస్థాయి సిబ్బంది గ్రామాలలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు.బ్యాంక్ అధికారుల ఒత్తిడీలను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.పంటలు లేక ప్రజలు అల్లాడుతుంటే బ్యాంక్ అధికారులు అప్పులు చెల్లించాలంటూ నోటీసులు పంపడం సరైంది కాదని, ప్రభుత్వమేమో ఒకపక్క ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల వరకు రైతు



రుణమాఫీ చేస్తామని చెప్పినప్పటికీ, బ్యాంక్ అధికారులు రైతులను ఒత్తిడి చేయడం చూస్తుంటే దూడను పాలు తాగమని ,బర్రెను తన్నమని చెప్పినట్లుగా ఉందని వారు ఎద్దేవా చేశారు ప్రభుత్వం చొరవ తీసుకొని బ్యాంక్ అధికారులను కట్టడి చేస్తూ రుణమాఫీపై స్పష్టమైన ప్రకటన చేసి రైతులను ఆదుకోవాలని, లేకుంటే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులుకోమండ్ల గురువయ్య,కుంచెం శేఖర్,కోదండ చరణ్ రాజు,ముత్యాల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులను అమలు అయ్యేలా చూడాలి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం పరిధిలో గల గ్రామాలలో తీసుకున ప్రజాపాలన దరఖాస్తులను అర్హులైన పేదవారికి వృద్దులకు,వితంతువులకు, దివ్యాంగులకు పించన్, కొత్త రేషన్ కార్డులు,ఇళ్లులేని పేదవారికి ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని ఎంపిడివో సూపరిండెంట్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన ఆర్టీఐ మండల ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలరాజు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

- ఎడ్ల అశోక్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఈనెల 27న అచ్చంపేటలో జరిగే బీజేపీ విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంటు ప్రభారి ఎడ్ల అశోక్ రెడ్డి అన్నారు. శనివారం ముఖ్య నాయకులు,మండల అధ్యక్షుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎడ్ల అశోక్ రెడ్డి,కామారెడ్డి జాయింట్ కిల్లర్ కాటేపల్లి వెంకట రమణా రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో నరేంద్రమోదీ సర్కారు రావడానికి మనమంతా సైనికులవోలే పని చేయాలని కోరారు. నరేంద్రమోదీ విజయాన్ని ఎవ్వరూ ఏ శక్తీ అడ్డుకోలేదని అశోక్ రెడ్డి అన్నారు. విజయ సంకల్ప యాత్ర లింగాలలో ప్రవేశించి అచ్చంపేట పట్టణంలో రోడ్డు షో తో ముగుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధులు కట్ట సుధాకర్ రెడ్డి, సోలంకి శ్రీనివాసులు, పార్లమెంటు కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి,మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ నరేందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్,అసెంబ్లీ కన్వీనర్ మొక్తాల రేనయ్య,అచ్చంపేట నియోజకవర్గ ప్రభారి జగదీష్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి



నాగరాజు,గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మ నాయక్,మహిళ మోర్చా జిల్లా అధ్యక్షులు బల్మూరి జానకి,బీజేపీ జిల్లా కార్యదర్శిలు కుందేళ్ల సైదులు యాదవ్, శ్రీనునాయక్,పత్యా నాయక్, వివిధ మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ గుర్రంపోడు మండల కమిటీ ఎన్నిక ....



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ...

బహుజన్ సమాజ్ పార్టీ గుర్రంపొడు మండలం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు తెలిపారు శనివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో బిఎస్పీ కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు మండల అధ్యక్షుడిగా పోలే శ్రీను కార్యదర్శిగా పాలడుగు శశిధర్ కుమార్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ప్రసాద్ సుధాకర్ ప్రవీణ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా చిమ్ముల నరేందర్ రెడ్డి

-బచ్చన్నపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగాచిమ్ముల నరేందర్ రెడ్డి నియామకం

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లాలో సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లాలోని పలుమండలాల అధ్యక్షులను,మోర్చాల అధ్యక్షులను బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి శుక్రవారం ప్రకటించడం జరిగినది.ప్రస్తుతము ఉన్న మండల అధ్యక్షులను జిల్లా కమిటీలో బాధ్యులుగా వారి సేవలనువినియోగించుకోవడంజరుగుతుందనిజిల్లాఅధ్యక్షులుతెలియ ుజేసారు.బచ్చన్నపేట మండల అధ్యక్షునిగాచిమ్ములనరేందర్రెడ్డినియమితుయ్యారు.ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల అద్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకం తో బచ్చన్నపేట మండల అధ్యక్షులు గా అవకాశం ఇచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు, డా.ఆరుట్ల దశమంత్ రెడ్డికి,నాతోటినాయకులకి,కార్యకర్తలకి,పేరు పేరున ధన్యవాదములు తెలుతున్నానన్నారు.



## శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు ముఖ్య అతిథిగా ఆహ్వానం.



ప్రజా గొంతుక/ న్యూస్ కుత్బుల్లాపూర్

రంగారెడ్డి/జిల్లా బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ గాజులరామారం, రాజీవగాంధీ నగర్, మెట్టుకానిగూడ లో ఈనెల 26 సోమవారం రోజున జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతరకు ముఖ్య అతిధిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని ఆహ్వానించిన నూతన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో పి. పందు యాదవ్, శ్రీశైలం యాదవ్, మహేష్ యాదవ్, రాధాకృష్ణ యాదవ్, కిషోర్, శివ, వినయ్, సంపత్, ఆదిత్యలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు



ప్రజా గొంతుక/ కేసముద్రం/ ఫిబ్రవరి/ 24

కేసముద్రం మండలం తౌర్య తండ గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బ తండాలో ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్ నిధుల నుండి మంజూరు అయిన ఐదు లక్షల విలువ చేసే రెండు సీసీ రోడ్లన మహబూబాబాద్ శాసనసభ్యులు గౌరవ శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్

ఆదేశాల మేరకు సీసీ రోడ్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు శ్రీ అల్లం నాగేశ్వర్ రావు

ఈ కార్యక్రమంలో త%శీ%ర్య తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్,సీనియర్ నాయకులు బండారు దయాకర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాము, మాజీ ఉప సర్పంచ్ వాంకుడోత్ మంగమ్మ, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ముడావత్ రామ్ చంద్రు, భూక్య రామ్ తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ రమేష్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాంకుడోత్ బాబులాల్, మాజీ వార్డు సభ్యులు శ్రీధర్, మాలోత్ హర్య, వాంకుడోత్ సునీతఏరాజు, వాంకుడోత్ వాగ్య, తండ నాయకులు వీరన్న, అశోక్, మైబు, రాము, భీమా తదితరులు పాల్గొన్నారు..

## బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్



-రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ కే.వి కృష్ణారావు.

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్ అని డాక్టర్ కే వి.కృష్ణారావు తెలిపారు.శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తి కవి గురు రవిదాస్ జయంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి డాక్టర్ సి.రాజ సార్ ,,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఫోరం చైర్మన్ ఖమ్మం జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక తెలంగాణ రాష్ట్రీయ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు అమనగంటి సిద్దేశ్వర్ సతీష్ అశోక్ దనుంజయ్ విజయ్ కుమార్ ప్రభాకర్ లు నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె.వి.కృష్ణారావు మాట్లాడుతూ బహుజన సమాజానికి వారు చేసిన సేవలను స్మరించుకుని మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి లో చెప్పులు కుట్టే నిరుపేద కుటుంబంలో జన్మించారు.ఆధ్యాత్మిక గురువుగా, బహుజనులను తన కవిత్వంతో ఏకం చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా,తన కళం నుంచి ఎన్నో కవిత్వాలు జాలువారిన కవిగా అందరికీ సుపరిచితమేనని,భక్తి ఉద్యమానికి చెందిన భారతీయ ఆధ్యాత్మిక కవి-సన్యాసి రవిదాస్ అని కొనియాడారు.

## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మద్యపానం మాదకద్రవ్యాల మీద అవగాహన సదస్సు...





- పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం కనగర్తి గ్రామంలో శనివారం శ్రీవాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల సుల్తానాబాద్ వారి ఎన్ ఎస్ ఎస్ జాతీయ సేవా పథకం ఐదో రోజుల్లో భాగంగా హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించడంతోపాటు పిల్లలతో మధ్యాహ్నం వేళ మద్యపానం గంజాయి డ్రగ్స్ నిషేధిత కార్యక్రమం చేపట్టడంతో పాటు శ్రీరామచంద్ర మిషన్ అల్లంకి రాజేందర్ ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రాన్ని నిర్వహించడం జరిగింది.. అంతేగాక అంబేద్కర్ కూడలిలో విద్యార్థులతో డ్రగ్స్ నిషేధం పైన అవగాహన ర్యాలీతో పాటుగా మానవహారం చేపట్టారు దీనిలో పాఠశాల విద్యార్థులు వాలంటరీలు శ్రీవాణి డిగ్రీ %డ%పి జి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఎర్ర రమేష్ పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రావణ్ ఇంచార్జ్ అంబాల కుమార్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా వెన్న ఈశ్వరప్ప నియామకం

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్,ఆధ్వర్యంలో గండేడ్ మండలం వెన్నచెడు గ్రామ వాస్తవ్యులు వెన్న ఈశ్వరప్పని వారి సేవలను గుర్తిస్తూ, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించినారు.ఈ సందర్భంగా వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వారికీ ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసినారు.తెలంగాణ రాష్ట్రంలోని ఓబిసి కులాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల శ్రమిస్తామని తెలిపినారు.

# సామాజిక సమరసతా మూర్తి శ్రీ సంత్ రవిదాస్.647వ జయంతి శుభాకాంక్షలు

టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్

మజా గొంతుక రంగారెడ్డి జిల్లా బ్యూరో ఆర్ఆర్ గౌడ్

శంషాబాద్ హై స్కూల్ గ్రౌండ్లో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టీఎస్ఎస్ఓ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సంత్ రవిదాస్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా

టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ ఆయన ఆధ్యాత్మిక సన్యాసి గానే అంటరాని వారి కోసం ఉద్యమాన్ని నడిపారు వారి సాంఘిక విముక్తి కోసం కృషి చేశారు లక్షలాది సూద్ర అంటరాని కులాలకు చెందిన ప్రజలు ఆయనను అనుసరించారు ఎక్కడైతే అందరికీ భోజనం లభిస్తుందో ఎవరు ఆకలితో నిద్రపోరో ఎక్కడా ఎక్కువ తక్కువల అసమానతలు లేకుండా ప్రజలు జీవిస్తూ ఉంటారో అలాంటి సమాజాన్ని అలాంటి పాలన వ్యవస్థను రవిదాస్ కోరుకున్నారు కులం గురించి ఎవరు ఎవరిని అడగకూడదు బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు శూద్రులు అందరూ మనిషి కులానికి చెందిన వారే మానవత్వమే పరమ ధర్మం అని ఆయన బోధించారు ఆయన భక్తి ఉద్యమం లో కుల వ్యతిరేక పోరాట దృక్పథం ఉంది రవిదాస్ తనను తను చమార్ గా ప్రబోధించుకుంటూ కులాలను దేవుడు సృష్టించలేదని వాటిని మనిషే సృష్టించాడని స్పష్టంగా చెప్పారు మనిషి పీల్చుతున్న శ్వాస ఒకటే అయినప్పుడు మనుషుల్లో ఎక్కువ తక్కువ ఎందుకని ప్రశ్నించారు మనిషి కులాన్ని బట్టి ఉన్నతడు కాలేడు గుణంతో పనులతో గొప్పవాడు అవుతాడని చాటారు ఆయన తన సాహిత్యం




ద్వారా ఎవరినైనా ప్రశ్నించే వచ్చనే ధైర్యాన్ని ప్రజల్లో నింపాడు జాతి వైద్యాధికులైన అంబేద్కర్ పులే లాంటి వారిపై రవిదాస్ తదిత భక్తి కవులు ప్రభావం ఉంది ఆయన ఒక వ్యక్తి కాదు ఉద్యమ సామాజిక సమరసత్వ కోసం పోరాటే ప్రతి ఒక్కరికి ఒక ఉత్తేజం

టి ఎస్ ఎస్ ఓ కమిటీ సభ్యులు సందీప్ కుమార్. లోకేష్ చారి. రమేష్ .మోహన్ .జగదీష్. శ్రీధర్. భరత్. మహేశ్వరి .శ్వేత. ఉమరాణి .శ్రియ .నికిత. స్వప్నిక. స్వరల. గౌతమి. అనిల్. దీపక్. కుమార్ యాదవ్. భరత్ .శరత్, తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు





ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో తిరుపతి దేవస్థానం వారు తలపెట్టిన సత్యనారాయణ స్వామి వ్రతాలు, శ్రీరామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ పూజారి జంగిలి ఆంజనేయులు, ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ స్వామి వారికి అలంకరణ నిర్వహించి సత్యనారాయణ స్వామికి నైవేద్యాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో, పూజారి జంగిలి శ్రీరామ్,సవాద్ మల్లారెడ్డి, సవాద్ కర్ణాకర్ రెడ్డి, నరసమ్మ,రా పెల్లి చక్రపాణి, పల్లపు రామకృష్ణ, ఇజ్జగిరి నారాయణ, బత్తిని బాల మల్లయ్య, ఎర్రోజు శ్రీనివాస్, ఇజ్జగిరి కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

## యాభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా...



- మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం కొలనూరు గ్రామంలో వెలిసిన సమ్మక్క సారాలమ్మ అతిపెద్ద జాతర మేడారం తరువాత ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ జాతరగా 1974లో అప్పటి సర్పంచ్ దండంనేని వెంకటేశ్వరా రావు ఆధ్వర్యంలో గుర్తింపు పొంది యాభై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మాజి ఛైర్మెన్ గుండేటి ఐలయ్య యాదవ్ స్వీట్లు పంపిణి చేశారు అనంతరం వారు మాట్లాడుతు,, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రులు , పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు నాయకత్వంలో భక్తులకు రోడ్ల సౌకర్యం,నీళ్లు,వీద్యుత్ లైట్లు మరియు అన్ని వసతులు కల్పించినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు

పత్రిక విలేకరులకు మరియు పోలీస్ సిబ్బందికి.మండలం ఆదికారులకు.గ్రామ పంచాయతీ సిబ్బందికి , పారీశుద్ధ కార్మిక సిబ్బంది కి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య.గట్టు యాదవ్. గాజుల శివశంకర్.ఆట్టెపల్లి మధు.గడ్డంగణేష్.కళ్లేపల్లి శంకర్.తోట్ల శ్రీకాంత్,గుండేటి శ్రీకాంత్,తోట్ల ఉదయ్,గడ్డం రాజకుమార్.దేవిడి ఎల్లారెడ్డి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగుతున్న శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల కేంద్రంలోని సోమనాద్రి కోటలో వెలిసిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.ఈనెల 21 ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 27 వరకు జరగనున్నాయి. ఈనెల 21న బుధవారం మూలవిరాట్ కు నిత్య విశేష ఫల పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ, పుణ్యాహావచనము, అంకురార్పణము, దేవత ఆహ్వానం, దీక్ష వస్త్రం, కలష, గోపూజ, ధ్వజారోహణం, ధాన్య పూజ, శేష వాహనంపై ఆలయ ప్రాంగణం నందు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు శాశ్వత సభ్యులు మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈనెల 22న గురువారం పంచామృతాభిషేకం ,శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కళ్యాణోత్సవం సాయంత్రం జరిపారు.అనంతరం మయూర వాహనంపై ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బండ్ల జ్యోతిలు హాజరై కళ్యాణ మహోత్సవ సందర్భంగాస్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈనెల23న శుక్రవారం విశేష ఫల పంచామృతాభిషేకం ,అనుగ్రహ సందేశం, సాయంత్రం గరుడ వాహనంపై లింగం బావి నందు తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈనెల 24న పౌర్ణమి శనివారం నాడు పంచామృతాభిషేకం, వ్రతంగా హెూమం, అభిషేకం, తులాభారం, పులిహోర కోట, శ్రీ శేష దాసులు, రాఘవేంద్ర స్వామి భజన మండలి వారిచే హరినామ సంకీర్తనలు. మొదటి రోజు నుంచి ఈ పూజాది కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటూ ఈ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో కనులారా తిలకిస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. మాఘ పౌర్ణమి శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో దేవాలయానికి తరలివచ్చారు. అనంతరం జరుగుతున్న పూజాది కార్యక్రమాలను తిలకిస్తున్నారు. గద్వాల పట్టణ ప్రజలతోపాటు పరిసర గ్రామాల ప్రజలు, కర్నూలు, రైచూరు ప్రాంతాల నుంచి సైతం భక్తులు ఈ బ్రహ్మోత్సవాలను తిలకించడానికి వస్తున్నారు.

## ప్రజల నూతన ఎస్సై బి.మహేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన కాంగ్రెస్ నాయకులు



పెద్దవంగర ఫిబ్రవరి 24(ప్రజా గొంతుక ) బదిలీ పై

పెద్ద వంగర మండల పిఎస్ కు నూతనంగా వచ్చిన ఎస్సై బి.మహేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిన రామచంద్రు తండా గిరిజన కాంగ్రెస్ నాయకులు వెంకన్న,దస్రు,పాప,చందు, అమర్సింగ్,శివ,హట్యా, రమేష్,సోమని,సురేష్, చందర్,రాజేష్,శ్రీనివాస్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ మండలం తాళ్ళసింగారం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్దులు ఉపాధ్యాయులుగా ఒక్క రోజు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించుకున్నారు.ఇందులో కలెక్టర్ గా తులసి,డిఈవో అద్విత ఎంఈవో వర్షిత ఎంఎన్వో అజిత్ కాంప్లెక్స్ ఎచ్ఎం చంద్రశేఖర్,ఎచ్ఎం వర్షిత్ సాయి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లలలో నాయకత్వ లక్షణాలు వివిధ హోదాలలో ఎలా వ్యవహరించాలో అలవాటు అవుతుందని తెలిపారు కాంప్లెక్స్ ఎచ్ఎం రఘుప్రసాద్,ఎచ్ఎం హర్షవర్ధన్ రెడ్డి,స్తానిక మాజీ సర్పంచ్ సుర్వి నరసింహాగౌడ్,మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ జంపాల కృష్ణ ,మాజీ వైస్ ఛైర్మన్ దొనకొండయాదయ్య,పేరెంట్స్ మల్లయ్య,కవిత,దివ్య,అంబిక,రాణి,అలివేలు,సంగీత,కీర్తి,ప్రియాంక,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర

**అధికారులు సమన్వయంతో పని చేయాలి**
**అధికారులకు 3 షిఫ్ట్ లా వారీగా విదుల నిర్వహణ**
**భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**
**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**మెదక్ ప్రజా గొంతుక న్యూస్:**

ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. మార్చ్ 8,9.10 మూడు రోజుల పాటు వైభవోపేతంగా నిర్వహించనున్న ఎడుపాయల జాతర ఏర్పాట్ల ప్రగతి పై శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో , అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు, రమేష్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య గతం కంటే ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయని , గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయవలసినదిగా అధికారులకు సూచించారు. భక్తుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ఉండడమే జాతర విజయవంతానికి చిహ్నమని, కాబట్టి అధికారులు సమిష్టిగా, సమన్వయంతో ఈ మూడు రోజులు మరింత కష్టపడి పనిచేయాలని, అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు.

ఇందుకోసం ప్రతి ఒక్కరు పిన్ పాయింట్ వారీగా రోజు వారి షిఫ్ట్ ప్రకారం సిబ్బందికి విధులు కేటాయించి, పాసులు జారీ చేయాలని తద్వారా సిబ్బంది విధులు సమర్థవంతగా నిర్వహిస్తారని అన్నారు. ఫోర్ వీలర్, ద్విచక్ర వాహన పాసుల జారీ, పార్కింగ్ ని హేతుబద్ధీకరించడం వల్ల జాతరలో చాలా సమస్యలను అధిగమించవచ్చని అన్నారు. బ్యారీ కేడింగ్ , పూర్తి చేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య కార్మికులను నియమించుకోవాలని, షవర్లు, మంచినీటి కుళాయిలు, శౌచాలయాలు అన్ని వినియోగంలో ఉండేలా చూడాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, జిల్లా నలుమూలల నుండే గాక ఇతర ప్రాంతాల నుండి బస్సులు నడపాలని, గజ ఈతగాళ్లు, వైద్య ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో , జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, ఈ ఈ అర్ డ్బ్ల ఎస్ కమలాకర్ , డి ఆర్.డి.ఎ శ్రీనివాసరావు, మెదక్ అర్ డి ఓ అంబ దాసు రాజేశ్వర్, నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు ఎంపిడివో లు,స్పెషల్ ఆఫీసర్స్ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాట అంటే తప్పని ఎమ్మెల్యే రోహిత్..!



**మెదక్ ఖిల్లా లో వెలుగుతున్న లైట్లు**
**మెదక్ ఖిల్లా ను పటిచుకొని గత తెరాస ప్రభుత్వం**

మెదక్ /ప్రజా గొంతుక న్యూస్

మెదక్ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మెదక్ కిల్లా పై హరిత హోటల్ ని ఏర్పాటు చేసి ఖిల్లా ని అభివృద్ధి చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం పోయిన తర్వాత గత పది ఏళ్ల నుండి ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మెదక్ జిల్లాని పట్టించుకోవడం గాని కనీసం రోడ్లు బాగుపరచడం గాని మెదక్ టూరిజం ని పట్టించుకున్న పాపాన పోలేదు అదే విధంగా వీధి దీపాలు లేక ఈ మెదక్ ఖిల్లా ప్రాంతంలో రాత్రి అయితే మద్యం సేవిస్తూ గంజాయి తాగుతూ ఖిల్లా రోడ్డుపై మద్యం సీసాలు పగలగొట్టి ఆకతాయిలు టూరిజం పూర్తిగా ధ్వంసం చేయడం జరిగింది. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎమ్మెల్యే రోహిత్ ఇక్కడ జెండా ఎగురవేసి మెదక్ ఖిల్లా అభివృద్ధి కోసం వీధిలైట్ల ఏర్పాటుచేసి తదుపరి రోడ్లు ఏర్పాటు చేయించడం కోసం మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం కొత్త పోల్స్ ఏర్పాటు చేసి వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది పర్యాటకులు కుటుంబ సమేతంగా ఖిలాపైకి రావడానికి సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేపిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే మెదక్ ని ఒక పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతానని ఏదైతే ఎన్నికల్లో వాగ్దానం చేయడం జరిగిందో దానికి కార్యరూపం దాలుస్తూ మెదక్ ఖిల్లా పై నుండి అభివృద్ధిని మొదలుపెట్టారు

# క్వారీలో మిగిలిన రాయితో తమకు ఉపాధి

## కాదంటే జీవనోపాధి కోల్పోతాం!

ప్రజాగొంతుక న్యూస్ భీమాదేవరపల్లి

రెండు గ్రామాల మధ్య క్వారీ గొడవ
సయోధ్య కోసం ఎదురుచూపులు
కాశకాలనీ, రాంనగర్ గ్రామాల కాశల మధ్య వివాదం

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర శివారులోని ఆర్వీఆర్ (పొట్టిగుట్ట) క్వారీలో మిగిలిన రాయి రెండు గ్రామాల మధ్య వివాదంగా మారింది. శనివారం వంగర రంగయ్య పల్లి కాశల తమగోడు మీడియా ముందు వెళ్లగక్కారు. వారు తెలిసిన వివరాల మేరకు మండలంలోని వంగర శివారులోని పొట్టిగుట్టకు ఆర్వీఆర్ పేరుతో క్వారీ ఏర్పాటు చేసారు. గ్రానైట్ సరిపడా క్వాలిటీ లేకపోవడంతో సదరు యజమాని మధ్యలోనే వదిలేసాడు. గుట్టనుండి తీసిన రాయి వంగర రంగయ్యపల్లి కాషా కాలనీకి చెందిన సుమారు 200వందల మంది యాజమనితో మాట్లాడి చిన్న బండలుగా చేసి అమ్ముకుంటు జీవనం సాగిస్తున్నారు. కాగా ఇటీవల రాంనగర్ గ్రామానికి చెందిన కొందరు మా శివారులో ఉందని, మేమే క్వారీలో మిగిలిన రాయి అమ్ముకుంటామని అడ్డుకుంటున్నారని రంగయ్యపల్లి కాశ కాలనీకి చెందివారు వాపోతున్నారు. క్వారీ యజమాని బండ కొట్టుకునే వారికి మధ్యవర్తిత్వం వహిస్తున్న తిరుపతిరెడ్డి తమ వద్ద డబ్బులు తీసుకుని రాంనగర్ వారికి అప్పగించే ప్రయత్నం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నాలుగు సంవత్సరాలు నుంచి క్వారీ నిలిచిపోతే తాము దారి వేసుకుని పనులు చేసుకుంటున్నామని చెప్పారు. తాము పనిచేస్తుండగా



రాంనగర్ గ్రామానికి చెందిన వారు పని ఆపాలని దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఇదే వివాదంపై ఇరు వర్గాలు వంగర పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఎస్ఐ సైతం రెండు వర్గాలతో చర్చించి క్వారీ యజమానితో మాట్లాడుకోవాలని సలహా ఇచ్చారు. తమను కొన్నిరోజులు పనులు ఆపాలని మధ్యవర్తి తిరుపతి రెడ్డి రాంనగర్ చెందిన వారిని క్వారీ యజమాని దగ్గరకు తీసుకువెళ్ళి వారికే అప్పగించే ప్రయత్నం చేయడం మా జీవనోపాధి లేకుండా చేయడమేనని అన్నారు. తమ జీవనోపాధి సమస్య పరిష్కారానికి ఎవరైనా ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఇందులో షేక్ మౌలానా, షేక్ రషీద్, షాదుల్లా, నజీర్, అల్లి, జిబ్బర్, అఫ్జల్, గోరెమియా, లాలు, మేస్త్రి అలీ, బాష, పెద్ద లాలు, హుస్సేన్, అసిన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమము





ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి:

భద్రాచలం లోని ఎస్ ఎస్ జి ఎస్ సంస్థ కార్యాలయం నందు అటవీ వ్యవసాయ పద్ధతులపై గిరిజన ఉప పథకం కింద ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ ప్రోగ్రాం ఆఫీసర్ సతీష్ సహకారం తో జరిగిన శిక్షణ ఈ కార్యక్రమములో కె వి కే సైంటిస్ట్ శివ మరియు ఎస్ ఎస్ జి ఎస్ సంస్థ 12 మండలాల 24 మంది సిబంది పాల్గొన్నారు. ఐ టి సి/ ఎం ఎస్ కె వారి సహకారంతో ఎస్ ఎస్ జి ఎస్ సంస్థ వారు జామాయిల్ సాగు ద్వారా రైతుల ఆదాయం పెరగడానికి చూస్తున్నా కార్యక్రమాలు మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు.డాక్టర్ రామాంజనేయులు జామాయిలు, ఆయిల్ పామ్, జీడి మామిడి, కుంకుడు,మామిడి శ్రీగంధం, వివిధ రకాల చెట్ల పెంపకం మరియు వాటిలో లాభసాటిగా సాగు చేయదగిన అంతరపంటలు, నీరు మరియు ఎరువుల యాజమాన్యం లను గురించి విపులంగా వివరించారు. ఈ పంటలలో వచ్చే చీడ పీడలను నియంత్రించి అధిక దిగుబడిని పొందటానికి సమగ్ర సస్యరక్షణ పద్ధతులను వి.లక్ష్మీనారాయణ వివరించారు.కెవికె సైంటిస్ట్ శివ అయిల్ పామ్ లో వచ్చే చీడ పీడల నివరణ చర్యలపై వివరించడం జరిగింది ఈ కార్యక్రమములో ఎస్ ఎస్ జి ఎస్ సంస్థ పిసి.గణేష్, అరుణ్, ప్రవీణ్ మరియు సంస్థ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించిన...




**- ఇన్స్పెక్టర్ జె.కృష్ణమూర్తి**

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ జె.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గోదావరిఖని బస్ స్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్స్ మరియు ప్రయాణికులకు సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, కానిస్టేబుల్స్, ఓ.శ్రీనివాస్, నిమ్మతి శ్రీనివాసు, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## వెండికొండ సిద్దేశ్వర స్వామి పౌర్ణమి అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక :శంషాబాద్




శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని

మహావీర్ కాంప్లెక్స్ సమీపంలో ప్రతినెల పౌర్ణమి నాడు అన్నదాన కార్యక్రమము,, జరుగుతుంది శనివారం పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం పాల్గొన్నవారు,సంతోష్ కుమార్, కోడూరి సిద్దేశ్వర్, జైహింత్ కుమార్, సిద్ధులు, బి రాజు, డి మహేష్, భక్తుల సహకారంతో ప్రతి పౌర్ణమి రోజు వెండికొండ సిద్దేశ్వర అన్నదాన ప్రసాదాలు నిర్వహించబడుతుంది గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమం జరుపబడుతుంది, ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు మాట్లాడుతూ, అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని అంటారు. ఎన్ని ప్రాణాలు చేసినా కానీ ఇంకా కావాలని అంటారు. అన్నదానం చేసిన ఎడల అన్నదానం స్వీకరించిన వారు చాలు, అంటారని ఈ సందర్భంగా తెలియజేశారు.

## "2008 లో సెలెక్టెడ్ బీఈడీ అభ్యర్థులకు తక్షణమే నియామక ఉత్తర్వులు అందించాలి"






**రాష్ట్ర సహాధ్యక్షులు బానోత్ రాములు నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి"**
**"15 సంవత్సరాల నిరీక్షణకు ముగింపు పలికి వారి జీవితాలలో వెలుగులు నింపాలి"**
**'కాంట్రాక్ట్ పద్ధతిలో కాకుండా రెగ్యులర్ నియామక ఉత్తర్వులు అందించాలని టిటిఎఫ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి'**

భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:

2008 %ఆఖాజ% నోటిఫికేషన్ లోని నిబంధన ప్రకారం మెరిట్ సాధించి నియామక ఉత్తర్వు కోసం వేచి ఉన్న సందర్భంలో ఎస్జీటీ పోస్టులో రిజర్వేషన్ డి ఈ డి వారికి 30 శాతం అని 2009 జనవరి 29న జీవో నెంబర్ 28 తీసుకొచ్చి 2008 %ఆఖాజ% నోటిఫికేషన్ ప్రకారం మెరిట్ సాధించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 3500 బిఈడి అభ్యర్థుల జీవితాలను ఈ జీవో అగమ్య గోచరంగా మార్చింది ఇప్పటికి న్యాయం కోసం గత 15 ఏళ్లుగా పోరాటం చేస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ చెందిన 2300 అభ్యర్థులు కు అక్కడి ప్రభుత్వం మూడేళ్ల క్రితం పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయడం జరిగింది . గత మూడేళ్లుగా వారు పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు . కానీ నీళ్లు, నిధులు, నియామకాలు.. నినాదంతో కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రం తెలంగాణలో మాత్రం గత 15 ఏళ్లుగా సుమారు 1200 మంది అభ్యర్థులు ఒకవైపు న్యాయస్థానంలో పోరాటం చేస్తూ మరొకవైపు ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేసినా గత ప్రభుత్వం హామీలకే పరిమితమైంది తప్ప న్యాయం చేయలేదు.. అప్పట్లో నియమించిన క్యాబినెట్ సబ్ కమిటీ కూడా బిఈడి మరియు డిఇడి అభ్యర్థులకు కామన్ మెరిట్ ప్రకారమే పోస్టింగ్ ఇవ్వాలని తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2010 జూన్ 21న జీవో నెంబర్ 27 ని విడుదల చేస్తూ అందరికీ కామన్ మెరిట్ ప్రకారమే పోస్టింగ్ ఇవ్వాలని సూచించింది.. జీవో నెంబర్ 27 ప్రకారమే పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయాలని గౌరవ సుప్రీంకోర్టు 2013 జూలై 15న రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించింది.. 2017 ఫిబ్రవరి 8 హైకోర్టు ధర్మాసనం మరియు 2022 సెప్టెంబర్ 27 లో గౌరవ తెలంగాణ హైకోర్టు బీఈడీ అభ్యర్థులకు పోస్టింగ్ ఇవ్వాలని ఆదేశించింది.. కానీ అప్పటి ప్రభుత్వం వారి గోడును, న్యాయస్థానం తీర్పును పట్టించుకోలేదు. ప్రస్తుత గౌరవ తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి గారు న్యాయస్థానం తీర్పును అనుసరించి 2008 %ఆఖాజ% లో మెరిట్ సాధించిన సుమారు 1200 మంది బిఈడి అభ్యర్థుల్ని ఎస్జీటీలుగా నియామక ఉత్తర్వులు ఇచ్చి వారికి న్యాయం చేయాలని ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము.

## విద్యార్థినిలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి :



మహిళా సాధికారిత ఆధ్వర్యంలో శనివారం రాఘవపూర్ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కాలేజీలో బేటి బచావో బేటి పడావో గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ దయా అరుణ, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం మహిళలకు,అలాగే బాలికల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి, సఖి, అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్స్ తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ ఆఫ్రా జబీన్, మహిళ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ సమీక్షా సమావేశం...



ప్రజా గొంతుక పెద్దపల్లి :

రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రామగుండం నియోజకవర్గంలో ఓటర్ శాతం పెంచుటకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ అధ్యక్షతన శనివారం ఎన్.టి.పి.సి. మిలీనియం హాలులో బి.ఎల్. ఓ. సూపర్వైజర్లకు, డిగ్రీ పీజీ మెడికల్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ లతో స్వీప్ యాక్షన్ ప్లాన్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించబడినది.ఇట్టి సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, రామగుండం, అంతర్గాం తహసిల్దార్ కుమారస్వామి, రామ్మోహన్ అంతర్గాం, పాలకుర్తి ఎంపీడీవో అలీమ్, శశికళ, డిప్యూటీ తహసిల్దార్ తిరుపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామంలోని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందే మల్లు దొర రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. సీతానగరం గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని ఒక గిరిజనేతరుడు 1/70 చట్టానికి విరుద్ధంగా ఆక్రమించి, అట్టి స్థలంలో ఇంటి నిర్మాణం కొరకు రేకుల షెడ్డును నిర్మించి, ఇసుక, మట్టి తోలకాలు నిర్వహించారని ఆరోపించారు. ఈ విషయంపై మండల రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు ఇవ్వని అనుమతులు గిరిజనేతరులకు ఎలా ఇస్తున్నారని రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సోందే మల్లుదొర తో పాటుగా నాయకులు డివిజన్ కార్యదర్శి కోరం మురళి, వాగే వెంకటేష్, తాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఆట దుస్తుల పంపిణీ చేసిన చైర్మన్ ఉప్పల వెంకటేష్



ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు అందరికీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఆధ్వర్యంలో గ్రామంలో చదివేటటువంటి విద్యార్థులందరికీ తన ట్రస్టు ద్వారా ఉచితంగా ఆట దుస్తులను అందించడం జరిగింది. అదేవిధంగా మార్చాల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల కట్టే కార్యక్రమం మరియు ఇండ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయిన ఇండ్లకు సిమెంటు,స్టీల్ తన సొంత ట్రస్ట్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల వెంకటేష్ అందిస్తున్నారు .భవిష్యత్తులో కూడా మార్చాల గ్రామంలోని నిరుపేదలకు మరియు విద్యార్థులకు అండగా ఉంటానని ఉప్పల వెంకటేష్ హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట రమణ, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, తలకొండపల్లి ఎంపీపీ నిర్మలశ్రీశైలం ,కర్తాల్ జెడ్పిటిసి దశరథ్ నాయక్, కర్తాల్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, కల్వకుర్తి వైస్ చైర్మన్ షాహీధ్,ఎంపీటీసీ సంతోష మల్లేష్ ,మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి నరసింహ ,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, భారత జాగృతి విద్యార్థి విభాగం అధ్యక్షుడు దారమోని గణేష్,యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,గోపాల్ నాయక్,డొక్క లింగం,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా విస్డం హై స్కూల్ అన్యువల్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్

రాయికల్ పట్టణంలోని అర్ అర్ గార్డెన్ లో విస్డం హై స్కూల్ స్వర్ణపేరుతో అన్వాల్ వేడుకను ఘనంగా నిర్వహించారు విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి

ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాహాసిల్దర్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాం మాట్లాడుతు విభిన్నమైన విలువలతో కూడిన విద్య విధానం అవలంభిస్తు విద్యార్థులలో విద్యతో పాటు సామాజిక ,సాంఘిక ,సాంస్కృతిక ,ఆధ్యాత్మిక దేశం పట్ల భక్తి,భాధ్యత లతో విలువలను నేర్పుతూ విద్యార్థులకు క్రమ శిక్షణ తో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్ బంగారు బాటలు వేస్తున్న విస్డం హై స్కూల్ రాజు రెడ్డి విద్యా విధానం అభినందనీయం అని అన్నారు. పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు పాఠశాల స్థాయి విద్యానే విద్యార్థులకు కీలకం అని ఈ చదువు ఎంత నాణ్యతగా ఉంటే విద్యార్థులు భవిష్యత్ లో అనేక రంగాలలో ఉన్నతంగా రాణిస్తారని ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతు ఈ విద్యా సంస్థ తీరు అభినందనీయం అని విద్యార్థులు సత్యనాదెళ్ల లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని, లేని లేకుండా వేకువజామున లేపి చదివి పించాలని క్రీడలతో కూడిన విద్యను అందించాలని విజ్ఞప్తి చేశారు

ఎస్సై అజయ్ మాట్లాడుతు విద్యార్థుల పేరెంట్ లు నిత్యం ఒక కన్నువేసి ఉండాలని వారు ఏమి చేస్తున్నారు ఎలా చదువుతున్నారు అనే విషయాల శ్రద్ధగా గమనించాలని సేల్ పోన్ మద్యమలకు దూరంగా ఉంచాలని ముఖ్యంగా గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు దరిచేరనివ్వకూడదు అని సూచించారు,మోటివేషనల్ స్పీకర్స్ పవన్ వాబిలాల శ్రీశైలం పిల్లల




పెంపకం గురించి తల్లిదండ్రులకు అద్భుతమైన అవగాహన కలిగించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ప్రెస్ జెఏసి అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలి...

– అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

పిల్లల నిండు జీవితానికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు

శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయు కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదేళ్లలోపు చిన్నారులకు మార్చి 3న ఏర్పాటు చేసే పోలియో బూత్ లలో పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందని, తదుపరి రెండు రోజుల పాటు సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసుకోని వారిని గుర్తించి వేయాలని, జిల్లాలో వంద శాతం 0–5 చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు జిల్లాలో మార్చి 3 నుంచి మార్చి 5వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని, జిల్లాలో 62 వేల 700 మంది 0–5 వయసు గల పిల్లలు ఉన్నారని వీరందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో 400 పోలియో బూతులు ఏర్పాటు చేస్తున్నట్లు, పోలియో చుక్కలు కార్యక్రమం లో పాల్గొనే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లకు త్రాగునీరు, భోజన సదుపాయం మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పల్స్ పోలియో చుక్కలు వేయుటకు బస్టాండ్లు, రైల్వే స్టేషను, ముఖ్యమైన కూడలి ప్రాంతాలలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో టాం–టాం ద్వారా పోలియో కార్యక్రమం నిర్వహించే తేదీలు, బూత్ వివరాలు ప్రజలకు తెలియ జేయాలని, మైక్ ల ద్వారా గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పల్స్ పోలియో కార్యక్రమం గురించి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలనీ తెలిపారు.

పల్స్ పోలియో కార్యక్రమం మార్చి 3న ఆదివారం ఉన్నందున పోలియో బూత్ లను ముందుగానే సిద్ధం చేసి బూత్ లలో నీటి వసతి, కుర్చీలు, ఇతర అన్ని సౌకర్యాలు ఏర్పాటు







చేయాలనీ, గ్రామాల్లో, మున్సిపాలిటీ లలో ఎక్కడేక్కడ బూత్ లు ఏర్పాటు చేశారనే సమాచారాన్ని ప్రజలకు ముందుగానే తెలియజేయాలని, బస్టాండ్, రైల్వే స్టేషన్ ఇతర రద్ది ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన బ్యానర్ లను ఏర్పాటు చేసి బూత్ వివరాలు, తేది, సమయం అన్ని వివరాలను తెలియపరచాలని అన్నారు.

# చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

## రాజీ మార్గమే రాజ మార్గం

## డా.శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.ఎస్.

మెదక్ ప్రజా గొంతుక న్యూస్

వచ్చే నెల 09-03-2024 నాడు జరుగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా ఎస్.పి డా.శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.ఎస్. గారు ఈ రోజు జిల్లా డి.ఎస్.పి లు,సి.ఐ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి రాజీ పడే కేసులలో తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ పడేలా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్.పి .బి.బాలస్వామి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాది మరియు ముద్దాయి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడే అవాకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని జిల్లా సిబ్బందిని మరియు కోర్ట్ కానిస్టేబుళ్లను ఎస్.పి గారు ఆదేశించినారు, అలాగే నేషనల్ లోక్ అదాలత్ కేసులో రాజీ అయ్యేటట్లు ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.వో లు ఛాలెంజ్ గా తీసుకొని కేసుల్లో ఉన్న ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. మెగా లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకూ ఎక్కువ కేసులు రాజీ చేయించాలన్నారు. రాజీ పడదగిన కేసుల్లో ఉన్నవారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసిమెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గం రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని సూచించారు. లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. న్యాయస్థాన అధికారులతో లైజనింగ్ ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు డిస్పోజల్




అయ్యేటట్లు చూడాలని తెలిపారు. నేరస్తులకు పోక్సో, మర్డర్, రేప్, మరియు ఇతర గ్రేవ్ కేసులలో నేరస్తులకు శిక్షలు పడేలా సాక్షులకు బ్రీఫింగ్ ఇవ్వాలని సూచించారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.

# పారిశ్యుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

– టి.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పారిశ్యుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని టి.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు.జనగామ జిల్లాలోని అంబేద్కర్ చౌరస్తాలో టి. ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు ఇరుగు యాకన్న మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో,మున్సిపాలిటీల్లో పని చేస్తున్న పారిశ్యుద్ధ కార్మికులే ప్రగతి నిర్మాతలు,వారిని గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు.జిల్లాలోని అంబేద్కర్ చౌరస్తా లో కార్మికులతో నిరసన తెలుపడం జరిగింది.ఈ నిరసనకు ముఖ్య అతిథిగా హాజరైన వంగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛ భారత్ లాంటి పథకాలతో ప్రచారం చేసుకుంటున్నారు.కానీ నిత్యం గ్రామాలను పట్టణాలను నగరాలను శుభ్రం చేస్తూ స్వచ్ఛ గ్రామాలను,పట్టణాలను చేయడంలో పారుశ్యుద్ధ కార్మికులే కీలక పాత్ర అన్నారు.అలాంటి కార్మికులకు ప్రభుత్వాలు కనీస గుర్తింపు ఇవ్వడం లేదన్నారు.ఈ రంగంలో 90 శాతం మంది మాదిగలు ఉండడంతో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.ఏళ్ళ తరబడి ఎలాంటి భద్రత లేకుండా పని చేసిన పర్మినెంట్ చేయక పోవడం విచారకరం అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా పుట్టినరోజు వేడుక

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర మండలం వంగవీడు గ్రామం ఎస్సీ కాలనీ నందు గ్రామ మాజీ ఉపసర్పంచ్ దర్శి మురళి- రేణుక దంపతుల గారాల పట్టి ప్రణవి 6వ పుట్టినరోజు వేడుకను స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ మే రుగు బెంజిమెన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రార్థన పూర్వకంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘస్తులు సంఘ పెద్దలు బంధుమిత్రులు చిన్నారి ప్రణవి ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో అమ్మమ్మలు, నాయనమ్మలు, తాతయ్యలు, పిన్నమ్మలు బాబాయిలు, పెద్దమ్మలు, పెద్దనాన్న లు మామయ్యలు అత్తయ్యలు బంధుమిత్రులు స్థానిక తెలుగు బాప్టిస్ట్ సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో పర్యటించిన ఎన్ హెచ్ ఎస్ ఆర్ సి బృందం



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలంలో నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ బృందం సభ్యులు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా వారు మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని అనంతరం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మారాయిగూడెం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను సందర్శించారు. బృందం సభ్యులు డాక్టర్ రాజేష్ ఆరోరా, ప్రహల్లాద్ అంబదాస్ గుంజల్ లు ఆరోగ్య మందిర్ లోని జాతీయ నాణ్యత ప్రమాణాలను పరీక్షించి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆయుష్మాన్ మందిర్ లోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారులు డాక్టర్ బాలాజీనాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ పుల్లారెడ్డి, వైద్య సిబ్బంది దుర్గ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్



పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలం మందిపల్ గ్రామం లో మహా శివరాత్రి పండుగ నీ పురష్కరించుకుని తేదీ 07-03-2024 నుంచి 09-03-2024 వరకు మందిపల్ గ్రామంలో నిర్వహించే శ్రీ ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ నీ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మందిపల్ గ్రామ ప్రజలు బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఎమ్మెల్యే ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,మఠం రాజశేఖర్,శివకుమార్,బుచ్చయ్య,యాదయ్య,పుల్లప,శివదర్శన్,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ అధ్వర్యంలో బెల్టులు ప్రదానం



# -ముఖ్య అతిధి గా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్ లో గల యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో విద్యార్థులకు బెల్టులు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ పాల్గొని విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోవమ్మా తల్లీ.. పోయిరావమ్మా....

# తల్లీ కూతుళ్ళ వనప్రవేశంతో ముగిసిన జాతర...







జనం నుండి వనంలోకి కోరిన కోరికలు తీర్చే, జగమేలే, దయగల తల్లులు పయనం...

చిన్న మేడారం, యాదాద్రి మేడారం, లక్ష్మక్కపల్లిలో ముగిసిన ఉత్సవాలు..

లక్షకు పైగా భక్తుల దర్శనాలు నాలుగు రోజుల్లో సహకరించిన పోలీసు, ఇతర శాఖల అధికారులకు నిర్వాహకులకు కృతజ్ఞతలు...

రాజాపేట, ఫిబ్రవరి 24 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర రాజపేట మండలంలోని మూడు ప్రదేశాలలో శనివారం సమ్మక్క సారలమ్మ వనప్రదేశంతో ముగిసింది. ఈ సందర్భంగా ఈనెల 20వ తేదీ నుండి నాలుగు రోజులపాటు జరిగిన జాతరకు సుమారు లక్షమంది భక్తజనులు అమ్మవార్ల దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో హాజరై తమ భక్తిని చాటుకున్నారు. రాజపేట మండలంలోని చిన్న మేడారం, చల్లూరు యాదాద్రి మేడారం,లక్ష్మక్క పల్లి గ్రామాలలో ఈ జాతరలు జరిగాయి. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మ బోనాలతో ప్రారంభమై, 21వ తేదీన సారలమ్మ గద్దె పైకి ఆగమనం,22వ తేదీన సమ్మక్క గద్దె పైన కొలువు తీరడం, 23వ తేదీన మొక్కులు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులకు వసతులు ఏర్పాటు చేశారు. చల్లూరు జాతరలో ఉచిత రవాణా, స్థలసదుపాయాలు, వైద్యం, నీటి సరఫరా, ప్రసాదం, మజ్జిగ ఉచితంగా అందజేశారు. మొదటిసారి జాతర ప్రారంభమైనప్పటికీ చల్లూరుకు అధిక సంఖ్యలో భక్తులు రావడం విశేషం. చిన్న మేడారంలో చింతల ఐలమ్మ, యాదాద్రి మేడారం చల్లూరు లో ఉచింతల పోచమ్మ భూపాల్ ఉపేందర్ సరిత పూజారులుగా పూజలు చేశారు. సుమారు 150 మందికి పైగా వివిధ హోదాలలో గల పోలీసు, అధికారులు విధులు నిర్వర్తించారు. డీసీపీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఏసీపీ రమేష్ ఎగిరిగుట్ట సీఐ వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో రాజపేట ఎస్సై బందోబస్తు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు మోత్కుపల్లి నర్సింలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, అదనపు కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్డిఓ అమరేందర్ దంపతులు, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, పడాల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాజపేట మండల వివిధ పార్టీల అధ్యక్షులు కాయితీ బాలు రెడ్డి, నమిల మహేందర్ గౌడ్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, చిగుళ్ల లింగం, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీపీ గోపగాని బాలమ్మని యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ సర్పంచ్ లు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, స్థానిక అన్ని పార్టీల పెద్దలు, ప్రత్యేక అధికారులు కార్యదర్శులు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. చల్లూరు లో మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి, కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు కంచర్ల రామచంద్రారెడ్డిలు జాతర ఏర్పాట్లు నిర్వహణ కార్యక్రమాలు చేపట్టగా, లక్ష్మక్క పల్లి లో ఒకే కుటుంబం కు చెందినవారు జాతర నిర్వహించగా, 30 సంవత్సరాలుగా చిన్న మేడారంలో జరుగుతుండగా ఈసారి 15వ, జాతర జరగడం విశేషం. 11 మంది ట్రస్టు సభ్యులు నిర్వాణ బాధ్యతలు తీసుకోగా ప్రత్యేకంగా ఈసారి ఇన్చార్జిలుగా చింతల అంజయ్య, చింతల సంపత్, చింతల సత్తయ్య, చింతల నరేందర్ లు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర సజావుగా జరిగేలా వ్యవహరించారన్నారు. ముగింపు రోజు మొక్కలు చెల్లించుకునేందుకు వేలాది మంది భక్తులు జాతరలో పాల్గొన్నారు. శనివారం అమ్మవార్ల వనప్రవేశం సాంప్రదాయ రీతిలో నిర్వహించారు.

# శ్రీ ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్



పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలం మందిపల్ గ్రామం లో మహా శివరాత్రి పండుగ నీ పురష్కరించుకుని తేదీ 07-03-2024 నుంచి 09-03-2024 వరకు మందిపల్ గ్రామంలో నిర్వహించే శ్రీ ఓంకారేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ నీ పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మందిపల్ గ్రామ ప్రజలు బ్రహ్మోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొనాలని ఆహ్వానించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో అలయ అర్చకులు మఠం రాజశేఖర్, శివశంకర్, గ్రామా బిఆర్ఎస్ అధ్యక్షులు కావాలి చెన్నయ్య, అశోక్ కుమార్,విజయ్, జొల్లు చిన్న బుచ్చయ్య,వడ్డే చిన్నయ్య,రాజు, బుచ్చయ్య,యాదయ్య,పుల్లప,శివదర్శన్,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గా విధుల్లో చేరిన రిజ్వాన్ భాషా షేక్



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లా కు నూతన కలెక్టర్ గా నియమించబడిన రిజ్వాన్ భాషా షేక్ శనివారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రధాన సమావేశ మందిరంలో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి,శాఖల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్,పింకేశ్ కుమార్ లు ఆయనకు స్వాగతం పలికారు.

# స్ట్రాబెర్రీ, గోల్డెన్ బెర్రీ క్షేత్రం లు పరిశీలన పాల్గొన్న ఎం ఏ ఓ వాని, ఏడిఏ విజయ్ చంద్ర



కూసుమంచి ఫిబ్రవరి 24 :

కూసుమంచి మండలంలోని కేశవపురం గ్రామంలో స్ట్రాబెరీ మరియు గోల్డెన్ బెర్రీ సాగు చేస్తున్నటువంటి మందపల్లి నాగరాజు అనే రైతు వ్యవసాయ క్షేత్రాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర మరియు మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఏడీఏ విజయ్ చంద్ర స్ట్రాబెరీ సాగులో పలు విషయాలను రైతుతో చర్చించారు. ఈ సందర్భంగా రైతు నాగరాజు మాట్లాడుతూ తాను విత్తనాలను లంబసింగి నుండి తెచ్చుకున్నారని స్ట్రాబెరీ సాగు మన వాతావరణంలో కొత్త పంట కావడంతో ఏ విధంగా వస్తుందో పరిశీలించడానికి తాను షేడ్ నెట్ లో ఈ రెండు రకాల పంటలను సాగు చేస్తున్నానని తెలిపారు. స్ట్రాబెరీ మొక్క వేసిన 45 రోజుల నుండి కాపుకు వస్తుందని స్ట్రాబెరీ సాగు చాలా లాభదాయకంగా ఉందని రైతు తెలిపారు. స్ట్రాబెరీ లను నేరుగా మార్కెట్లో అమ్మ వచ్చని లేదా స్ట్రాబెరీ లతో జామ్ తయారు చేసి కూడా అమ్మినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రవీందర్, సాయిరాం, మరియు వంశీకృష్ణ పాల్గొన్నారు.

